క్లుప్తంగా

విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక



విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ సభ్యులు

కోవెలకుంట్ల: స్థానిక అయ్యప్పస్వామి దేవాలయ ఆవరణలో విశ్వబ్రాహ్మణ సంఘం కోవెలకుంట్ల కమిటీని ఆదివారం ఆ సంఘం పెద్దలు భానుముక్కల విశ్వరూపాచారి, వీరబ్రహ్మాచారి, కుమార్ ఆచారి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తునికిపాటి మురళీమోహన్ ఆచారి, ప్రధాన కార్యదర్శిగా రాఘవాచారి, కోశాధికారులుగా ముత్తోజ్ హరికృష్ణమాచారి, సుబ్బకర్ణమాచారి, ఉపాధ్యక్షులుగా రాజేశ్వర ఆచారి, శ్రీనివాస ఆచారి, సుబ్రహ్మణ్యం ఆచారి, సహాయ కార్యదర్శులుగా ఉదయ్‌కుమార్, రామయ్య, రమేష్, సభ్యులుగా బ్రహ్మయ్య, జయంత్, గురువయ్య, శ్రీనివాస్, చంద్ర, మోహన్, నాగేంద్ర, హరినాథ్, వెంకటేశ్వర్లు, పరబ్రహ్మంను ఎన్నుకున్నారు.

మద్యం బాటిళ్ల స్వాధీనం

బనగానపల్లె రూరల్ : నందివర్గం పోలీసు స్టేషన్ పరిధిలోని బీరవోలుకు చెందిన చాకలి మనోహర్ నుంచి తెలంగాణ రాష్ట్రానికి చెందిన 93 ఓల్డ్‌మంక్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తిరుపాల్ ఆదివారం తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిందుడిని అదుపులోకి మద్యం బాటిళ్ల సీజ్ చేసి కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచినట్లు ఎస్‌ఐ తెలిపారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం



పేరుసోములలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సంజామల: వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపే ఎమ్మార్పీఎస్ లక్ష్యం అని ఆ సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మయ్య తెలిపారు. మండల పరిధిలోని పేరుసోముల, రెడ్డిపల్లె,ఆల్వకొండ గ్రామాలలో ఆదివారం వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నాయకులు ప్రచారం చేశారు. ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయవాది ఓబులేసు, నాయకులు కత్తి సుబ్బయ్య మాదిగ, శంకర్, పెద్దన్న శేఖర్, విజయకుమార్, ఓబులేసు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్ తనిఖీ

డోన్ టౌన్ : స్థానిక ప్రభుత్వ ఐటీఐలో ఈవీఎం, కంట్రోల్ యూనిట్స్, వీవీప్యాట్స్ భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్‌ను ఎన్నికల సాధారణ పరిశీలకులు, ఐఏఎస్ అధికారి పంకజ్‌కుమార్ ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌ఓ మహేశ్వరరెడ్డి, సహాయ రిటర్నింగ్ అధికారి మాధవకృష్ణారెడ్డితో స్ట్రాంగ్ రూం వివరాలు, భద్రత చర్యలను తెలుసుకున్నారు. అనంతరం ఈవీఎం, కంట్రోల్ యూనిట్స్, వీవీప్యాట్స్ కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించారు.

బుగ్గన అర్జున్‌రెడ్డి ప్రచారం



బుగ్గన అర్జున్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

డోన్ రూరల్ : మండల పరిధిలోని నక్కలవాగుపల్లి, కొత్తబురుజు గ్రామాలలో ఆదివారం ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ఆయన ప్రజలకు వివరించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజ్‌కుమార్‌యాదవ్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామచంద్రుడు, మాజీ సింగల్ విండో చైర్మన్ సోమేష్ యాదవ్, నాయకులు భాస్కర్‌రెడ్డి, నారాయణరెడ్డి, కృష్ణమూర్తి, మురళీధర్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, సోమయ్య, రంగారెడ్డి, మనోహర్, తిరుపతిరెడ్డి, రామ్మోహన్, బాలమద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

బేతంచెర్ల: పట్టణంలోని 20 వార్డులో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో పాటు కౌన్సిలర్స్ ఆదివారం వైఎస్సార్‌సీపీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. చాకలిపేట, ఎరుకలిపేట, వడ్డెపేట, బొంత పేట, బీఆర్ పేట కాలనీల్లో మంత్రి బుగ్గన అల్లుడు అనిరుద్ధిన్ రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. కౌన్సిలర్ చింతల నాగిరెడ్డి, కోట్ల మధు సూదన్, యంగమ్మ, నాగజ్యోతి, వైఎస్సార్‌సీపీ నాయకులు దస్తగిరి, నిరంజన్, మల్లిరెడ్డి, శేఖర్‌రెడ్డి, మునిస్వామి,మధు సూధన్‌రెడ్డి, వలీబాషా, నాగార్జున, నాగరాజు, మద్దిలేటి ,రమేష్, భాస్కర్ విస్తృతంగా ప్రచారం చేశారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.

నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్

డోన్ టౌన్ : ఎన్నికల విధుల్లో పాల్గొనేవారు, అత్యవసర సేవలు, ఇతర విభాగాలకు చెందిన వారు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ప్రత్యేక ఫెలిటేషన్ సెంటర్లను 6,7,8 తేదీల్లో స్థానిక బాలికల హైస్కూల్లో ఏర్పాటు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మహేశ్వరరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల శిక్షణ ఎక్కడ పొందారో అక్కడే పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాల్సి ఉంటుందన్నారు. డోన్ పరిధిలో 1970 మందికి మంజూరు చేశామన్నారు.

అభివృద్ధిని చూడండి... ఆదరించండి!

- ఐదు గ్రామాల్లో పర్యటించిన మంత్రి బుగ్గన
- గ్రామగ్రామానా బ్రహ్మరథం పట్టిన ప్రజలు



గూటుపల్లె గ్రామంలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు

బేతంచెర్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో డోన్‌ను మోడల్ నియోజకర్గంగా తీర్చిదిద్దామని, పట్టణాలతోపాటు గ్రామాల్లో జరిగిన అభివృద్ధికి ప్రతిఫలంగా మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని పాపసానికొట్టాల, తవిసి కొండ, హుసేనాపురం, గూటుపల్లె, ఆర్ ఎస్ రంగాపురం గ్రామాల్లో ఆదివారం మంత్రి బుగ్గన ఎన్నికల ప్రచారం, రోడ్ షో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో బాణా సంచా పేలుస్తూ, బంతి పూల వర్షం కురిపిస్తూ, హారతులు పడుతూ బుగ్గనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా బుగ్గనను స్వాగతిస్తూ యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. జై జగన్... జైజై బుగ్గన నినాదాలు హోరెత్తాయి. ఆర్‌ఎస్ రంగాపురంలో వైఎస్సార్‌సీపీ నాయకులు యమసాని రామమహేశ్వర్‌రెడ్డి, జగన్ మోహన్‌రెడ్డి, బీరవోలు నాగేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గ్రామ సర్పంచ్ రాజు ఆధ్వర్యంలో మంత్రి బుగ్గన కు ఘన స్వాగతం పలకడానికి భారీగా జనం తరలిరావడంతో గ్రామం కిక్కిరిసి పోయింది. మంత్రి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి మంత్రి బుగ్గన ప్రసంగించారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం జగన్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. మీ అందరి ఆశీర్వాదంతో డోన్ నియోజకవర్గం నుంచి 2014, 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎన్నికై ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతోనే ఇంత అభివృద్ధి సాధ్యమైందన్నారు. ఈ అభివృద్ధిని ఇంకా మెరుగ్గా కొనసాగించేందుకు తనతోపాటు ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని మంత్రి ప్రజలను కోరారు.

‘కోట్ల’ నాలుగు ఊర్ల పేర్లు చెప్పగలరా?

టీడీపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన మాజీ కేంద్ర మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి బేతంచెర్ల మండలంలోని కనీసం నాలుగు గ్రామాల పేర్లు అయినా చెప్పగలరా అని మంత్రి బుగ్గన ఎద్దేవా చేశారు. దశాబ్దాల రాజకీయ చరిత్ర అని గొప్పలు చెప్పుకోవడం తప్పా డోన్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదని ధ్వజమెత్తారు. నియోజకర్గంలో ఏమీ అభివృద్ధి జరగలేదని అసత్యాలు పలుకుతున్న కోట్ల... ఆయన చేసిందేమైనా ఉంటే చెప్పాలి కదా అని ప్రశ్నించారు. గతంలో ఎప్పుడూ జరగని విధంగా అభివృద్ధి చేసి చూపామని, ఈ విషయం టీడీపీ నాయకులకు తప్పా అందరికీ తెలుసన్నారు. ఇప్పటికైనా హుందాగా వ్యవహరించాలని, వాస్తవాలు మాట్లాడాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, గిడ్డంగుల శాఖ డైరక్టర్ బాబుల్ రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ కృష్ణ, మద్దిలేటిస్వామి ఆలయ చైర్మన్ రామచంద్రుడు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, తిమ్మయ్య, లక్ష్మి రెడ్డి, బండికాటి వెంకటేశ్వర్‌రెడ్డి, గూని నాగరాజు, తిమోతి, వెంకటస్వామి,మాబు, నూర్ అహ్మద్, రామళ్ల కోట రాజశేఖర్, రంగప్పగారి రంగస్వామి, శ్రీను, భరణి, సర్పంచ్ శ్రీరాములు, ఉప సర్పంచ్ సత్యం రెడ్డి, ఎంపీటీసీలు నాగశేషు, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి బుగ్గన పర్యటన

డోన్ టౌన్ : ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సోమవారం ఉదయం డోన్ పట్టణంలో, సాయంత్రం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ కార్యాలయం ఆదివారం ప్రకటన విడుదల చేసింది. ఉదయం.9.30 గంటలకు కాసింవలీ డిపో వీధిలో, 10 గంటలకు రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ సభ్యులు చిన్న కేశవయ్యగౌడ్ నివాస ప్రాంతం, 10.30 గంటలకు ఫ్రిడ్జ్ ఇంతియాజ్ స్ట్రీట్, 11.15గంటలకు సీపీఐ స్ట్రీట్, 10.30గంటలకు చిగురమానుపేట మసీద్, 11.45కు పిండి జిన్ను స్ట్రీట్‌లో ప్రచారం చేయనున్నారు. అదేవిధంగా సాయంత్రం 4గంటలకు మండలంలోని కొత్తకోట గ్రామంలో, 5గంటలకు దేవరబండ గ్రామాల్లో మంత్రి బుగ్గన ఎన్నికల ప్రచారం చేస్తారు.

వైఎస్సార్‌సీపీలోకి వలసల జోరు

బేతంచెర్ల: వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నుంచి వలసల జోరు ఊపందుకుంది. బేతంచెర్ల మండలంలోని ఆర్‌ఎస్ రంగాపురంలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా డోన్ మండలం చనుగొండ్ల, మల్లెం పల్లె గ్రామాలకు చెందిన 50 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. మల్లెంపల్లె గ్రామానికి చెందిన ముద్దు మద్దయ్య, బాలు, బలరాముడు, మనోహర్, లక్ష్మయ్య, రామక్రిష్ణ, మాధులు, ఎల్ల శేషు, శివ, బాలజీ మరో 15 కుటుంబాల సభ్యులు మంత్రి సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పుకున్నారు. అదేవిధంగా చనుగొండ్లకు చెందిన క్రిష్ణయ్య ఆధ్వర్యంలో బాలుబాయ్, నీలమద్దిరాజు, సూరన్న, లింగమయ్య, హరిజన ఓబులేస్, చంద్ర, నాగన్న, బాషా, వెంకటేష్, వీరాంజనేయులుతోపాటు 15 కుటుంబాలు టీడీపీని వీడి మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. వైస్సార్‌సీపీ గెలుపునకు సైనికుల్లా పని చేయాలని ఈ సందర్భంగా మంత్రి బుగ్గన సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మల్లెం పల్లె రామచంద్రుడు, నాయకులు శివ రామిరెడ్డి, మల్లెల భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.







మంత్రి బుగ్గనకు క్రేన్‌తో గజమాల వేస్తున్న అభిమానులు, మంత్రి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన మల్లెంపల్లె గ్రామస్తులు, చనుగొండ్ల గ్రామస్తులు

జగన్‌కు వాల్మీకులు అండగా ఉండాలి



మాట్లాడుతున్న వీడీ రాజగోపాల్, చిత్రంలో జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వాల్మీకులకు రాజకీయ పదవులు కల్పించి గుర్తింపునిచ్చిందని, త్వరలో జరగబోయే ఎన్నికల్లో వాల్మీకి సమాజం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని మైన్స్‌అండ్ జియాలజీ మాజీ డైరక్టర్ వీడీ రాజగోపాల్ తెలిపారు. ఆదివారం కొలిమిగుండ్లలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌తో తనకు సన్నిహిత సంబంధాలున్నప్పటికీ ప్రేక్షకునిగా ఆయన పరిపాలన గురించి స్పందిస్తున్నట్లు చెప్పారు. మీకు మంచి జరిగి ఉంటేనే ఓటేయండి అని చెప్పే దమ్మున్న రాజకీయ నాయకుడు వైఎస్ జగన్ అని కొనియాడారు. మైనింగ్‌పై కొత్త కొత్త విధానాలు తీసుకొచ్చారన్నారు. సీనరేజ్ తీసుకొచ్చి అక్రమాలకు అడ్డుకట్ట వేశారన్నారు. వైఎస్ జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పార్టీని గెలిపిస్తాయని పేర్కొన్నారు. వాల్మీకులకు సీఎం జగన్ అన్నిరంగాల్లో ప్రాధాన్యతనిచ్చారని, ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కమిషన్ ఏర్పాటు చేసి కేంద్రానికి సిఫారసు చేశారన్నారు. బనగానపల్లె నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీచైర్మన్ పాపిరెడ్డి అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. కార్యక్రమంలో కొలిమిగుండ్ల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ కాటసాని ప్రసాదరెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి పేరం సత్యనారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, నాయకులు పేరం బయపురెడ్డి, షిర్డీసాయి సేవా ట్రస్ట్ మేనేజర్ వీడీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు అండగా సీఎం జగన్



సమావేశంలో మాట్లాడుతున్న కాటసాని జయమ్మ

బనగానపల్లె : సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గిరిజనులకు అన్నివిధాలుగా అండగా నిలిచారని, వారి ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాలు వర్తింపజేశారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహం వద్ద ఆదివారం ఎస్టీసెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజనుల ఆత్మీయ సమావేశానికి జయమ్మతో పాటు ఏపీ ఇరిగేషన్ డైవలప్‌మెంట్ చైర్మన్ కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు అశ్వర్థనాయక్, ట్రైకార్ చైర్మన్ గుండా సురేంద్ర, జీవీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసనాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాటసాని జయమ్మ మాట్లాడుతూ గిరిజనులకు అండగా నిలిచిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని కోరారు. ఎస్టీసెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసనాయక్ 1.90లక్షల కుటుంబాలకు 3లక్షల ఎకరాల అటవీ భూములను వైఎస్సార్ ప్రభుత్వంలో సీఎం జగన్ పంపిణీ చేశారని గుర్తు చేశారు. ఈ నెల 13న జరుగు సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, నాయకులు శంకర్‌నాయక్, ఈశ్వర్‌నాయక్, ఈశ్వర్, ఈసారియల్లయ్య, ఈశ్వర్‌కుమార్, రాము, లక్ష్మణ్, మద్దిలేటి, సిద్దయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

సీఎం జగనన్న వెంటే జనం!

- మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధం
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని

సంజామల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే జనం ఉన్నారని, మళ్లీ ముఖ్యమంత్రి చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్పష్టం చేశారు. మండల పరిధిలోని అక్కంపల్లె, ఆర్.లింగందిన్నె, మిక్కినేనిపల్లె గ్రామాలలో ఆదివారం ఎమ్మెల్యే కాటసాని రోడ్‌షో, ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, కేడీసీసీ బ్యాంక్ డైరక్టర్ గుండం సూర్య ప్రకాష్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మల్కిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, ఉమ్మడి జిల్లాల ప్రచార జోనల్ ఇన్‌చార్జ్ పోచా శీలారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, అన్నెం శివరాం రెడ్డి, పి నాగిరెడ్డి, బారెడ్డి దేశాయ్ రెడ్డి తదితరులతో కలసి ఎమ్మెల్యే ఆయా గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే కాటసాని ప్రసంగించారు. ప్రతి పల్లె అభివృద్ధిలో మెరుస్తుందని, ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అమ్మఒడి, రైతు భరోసా, జగనన్న విద్య దీవెన, వసతీ దీవెన, వైఎస్సార్ ఆసరా, జగనన్న తోడు, వైఎస్సార్ చేయూత, ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు తదితర 32 సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అర్హులందరికీ అందించిన ఘనత జగనన్నకు దక్కుతుందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు యువతకు, రైతులకు, మహిళలను ఏవిధంగా మోసం చేశాడో గుర్తు చేసుకోవాలని ప్రజలను కోరారు. సీఎం వైఎస్ జగన్ ప్రతి హామీ నెరవేర్చారని, ప్రజలు అండగా నిలువాలన్నారు. ఈ నెల 13న ఫ్యాన్ గుర్తు ఓటు వేసి తనతోపాటు ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపంచాలని కాటసాని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటక్రిష్ణారెడ్డి, అన్నెం దేవి, దుగ్గిరెడ్డి నాగ్వేర్ రెడ్డి, కొప్పెట సంజీవరెడ్డి, కొప్పెట శివరామిరెడ్డి, వెంకటరామిరెడ్డి, బారెడ్డి విగ్నేశ్వర్ రెడ్డి, పెద్ద నాగేశ్వర్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి,లక్ష్మి నారయణ రెడ్డి, సుబ్బన్న, పెద్దయ్య, మద్దిలేటి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పేదలు పెత్తందార్ల మధ్య ఎన్నికలు



ఎమ్మెలే కాటసాని సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన బెలుం వాసులు

కొలిమిగుండ్ల: ప్రస్తుతం పేదలకు పెత్తందార్ల మధ్య ఎన్నికలు జరుగబోతున్నాయని, చంద్రబాబుకు ఓటుతో గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రజలను కోరారు. పేదల పక్షాన ఒంటరిగా పోరాడుతున్న సీఎం జగనన్నకు ప్రతి ఒక్కరూ అండగా నిలువాలని పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం బెలుం, చింతలాయిపల్లె, నందిపాడు గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి స్వగ్రామమైన చింతలాయిపల్లెకు ఎమ్మెల్యే రోడ్‌షో చేరుకోగానే నాయకులు, కార్యకర్తలు పూలవర్షం కురిపించి,పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ చంద్రబాబు 14 ఏళ్లు సీఎంగా పని చేసి ఏం సాధించారని ప్రశ్నించారు. బీసీ జనార్ధనరెడ్డి టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మైనింగ్ యజమానులపై దాడులు చేయించి కోట్లాది రూపాయిలు జరిమానా విధించారన్నారు. తాను విజిలెన్స్ అధికారులు తనిఖీలకు వెళ్లకుండా నిలువరించామని చెప్పారు. కార్యక్రమంలో బెలుం ఉపసర్పంచ్ బాచం మహేశ్వరరెడ్డి, చింతలాయిపల్లె, నందిపాడు సర్పంచ్‌లు లక్ష్మీనారాయణ, గుర్విరెడ్డి,రాష్ట్ర రెడ్డి కార్పోరేషన్ డైరక్టర్ అంబటి రామసులోచన, ఎంపీపీ కారపాకుల నాగవేణి, నాయకులు బాచం వెంకటసుబ్బారెడ్డి, దస్తగిరి, అంబటి చంద్ర మోహన్‌రెడ్డి, కొప్పుల నారాయణరెడ్డి, నీలం సంజీవకుమార్‌రెడ్డి, నాగేశ్వరరెడి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

బెలుం ఎస్సీ కాలనీకి చెందిన టీడీపీ నాయకులు పురుషోత్తం,రవితో పాటు పలువురు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. గ్రామంలోని ఎస్సీ కుటుంబాలు తనకు ప్రతి ఎన్నికల్లో అండగా ఉంటున్నారని ఈసారి జరిగే ఎన్నికల్లోనూ ఆశీర్వదించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి



ఆకుమల్ల రోడ్‌షోలో మాట్లాడుతున్న కాటసాని జయమ్మ

సంజామల: ప్రతి కుటుంబానికి మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ ప్రజలను కోరారు. మండల పరిధిలోని ఆకుమల్ల, గిద్దలూరు గ్రామాలలో ఆదివారం ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రచార విభాగ జోనల్ ఇన్‌చార్జ్ పోచా శీలా రెడ్డి, జిల్లా ప్రచార విభాగ కార్యదర్శి సిద్దం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బత్తుల రామ చంద్రా రెడ్డి, గౌరిగారి కిరణ్ కుమార్ రెడ్డితో కలసి కాటసాని జయమ్మ ఎన్నికల ప్రచారం,రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బనగానపల్లె నియోజకర్గాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నివిధాలుగా అభివృద్ధి చేశారన్నారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆకుమల్ల గౌరిగారి వేంకటేశ్వర్ రెడ్డి, గిద్దలూరు సర్పంచ్ తెలుగు ఉస్సేనమ్మ, గిద్దలూరు ఎంపీటీసీ ఆదిలక్ష్మి, సులోచన, పేరుసోముల సోసైటీ చైర్మన్ రహంతుల్లా, కంబగిరి తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లె : మండలంలోని పలుకూరులోని కొత్తపేట, బండాలాగు కాలనీల్లో ఆదివారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి,జిల్లా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వారు ప్రజలకు వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎస్పీఆర్ విద్యాసంస్థల అధినేత శనివారపు వెంకట్రామిరెడ్డి, గుండం సురేంద్రనాథ్‌రెడ్డి, మండ్ల భూపాల్‌రెడ్డి, కాటసాని పుల్లారెడ్డి, కామిని బాలుడు, వడ్డెవెంకటేష్, ఇదూర్‌సా, దస్తగిరి, రాజా, బషీర్ మధు తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లె : పట్టణంలోని ఎల్ఐసీ రోడ్డు, ముత్తుమియ్య కాలనీల్లో ఆదివారం కాటసాని ఓబులరెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి కాలనీల్లో విస్తృతంగా పర్యటించి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు ఓబులరెడ్డి వివరించారు. చంద్రబాబు బూటకపు హామీలు నమ్మొద్దని, ప్రజల వద్దకే పాలన సాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అత్తార్ జాహెద్, షేక్‌ముస్లిం కార్పొరేషన్ డైరక్టర్ అబ్దుల్‌ఖైర్, స్థానిక నాయకులు మాబుసా, ఎవరెస్టుబాబు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవుకు: మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో ఆదివారం వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకుడు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీనియర్ నాయకుడు చల్లా సూర్య ప్రకాశ్ రెడ్డితో కలిసి గ్రామంలో విస్తృతంగా పర్యటించిన ఆయన ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చల్లా ప్రజలను కోరారు.

బనగానపల్లె రూరల్ : మండల పరిధిలోని రాళ్లకొత్తూరు, తాండా గ్రామాల్లో ఆదివారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కాటసాని ప్రసాదరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆయా గ్రామాల్లో విస్తృతంగా పర్యటించిన ఆయన ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో తమ్మడపల్లె సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, రాజు, వెంకటయ్య, రామకృష్ణ, తుకారం, గోవింద్ నాయక్, బాలుడునాయక్, హనుమంతు నాయక్, లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కోవెలకుంట్ల: పట్టణంలోని సాయి నగర్‌లో కోవెలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ వాసగిరి సాయికృష్ణమూర్తి(లాయర్‌బాబు), వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు కర్రా తేజవర్ధన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. నవరత్న పథకాలతో ప్రతి కుటుంబానికి మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి మరోసారి పట్టం కట్టాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అక్బర్‌బాషా, రమేష్, సహదేవరెడ్డి, దశరథరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ముత్తుమియ్యా కాలనీలో ఇంటింటి ప్రచారం చేస్తున్న కాటసాని ఓబులరెడ్డి



పలుకూరులో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గుండం శేషిరెడ్డి,గుండం నాగేశ్వరరెడ్డి



ఉప్పలపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి



రాళ్లకొత్తూరులో ఇంటింటి ప్రచారం చేస్తున్న కాటసాని ప్రసాద్‌రెడ్డి



సాయి నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న లాయర్‌బాబు



ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన కాపులపల్లె గ్రామస్తులు

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక

బనగానపల్లె రూరల్ : మండలంలోని కాపులపల్లె గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. అవుల పుల్లారెడ్డి, అవుల బాలగుర్రెడ్డి, నామాల శ్రీనివాసులు,పాణ్యం ఇబ్రహీం, బుగ్గాడ్డి వెంకట శ్రీనివాసులు, మిద్దె చిన్న ఓబులేసులు తదితరులకు ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కాపులపల్లె గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు నామాల మహేష్, బాలతిమ్మారెడ్డి, కాట్రెడ్డి మద్దిలేటిరెడ్డి, సాదిక్‌హుస్సేన్, బొజ్జయ్య, నామాలవెంకటస్వామి,బేగరి చిన్న చెన్నయ్య, ప్రతాప్ రఫీ తదితరులు ఉన్నారు.



పార్టీలో చేరిన జ్వాలాపురం గ్రామస్తులతో ఎమ్మెల్యే జ్వాలాపురం గ్రామస్తులు...

జ్వాలాపురం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే కాటసానిరామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. చాకలి వెంకటరమణ, చాకలిరవి, చాకలి ఆనంద్, చాకలి మనోహర్, బందేల రవి, తెలుగు బాలన్న, ఇటిక్యాల నాగరాజు, జాగులాజర్ తదితరులు వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పుకున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు సాదనగిరి నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసిన మంత్రి బుగ్గనను గెలిపించుకుందాం



జగదుర్గంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న కిరణ్‌కుమార్‌రెడ్డి



రైల్వే కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

ప్యాపిలి: డోన్ నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని మూడోసారి గెలిపించుకుందామని మంత్రి అల్లుడు కిరణ్ కుమార్ రెడ్డి ప్రజలను కోరారు. మండల పరిధిలోని జలదుర్గంలో జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డితో కలసి ఆదివారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రజలతో మాట్లాడి గ్రామంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. మరోమారు జగనన్న సీఎం అయితే నవరత్నాలు పథకాలన్నీ కొనసాగుతాయని తెలిపారు. చంద్రబాబు నాయుడి బూటక హామీలు నమ్మొద్దని, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

డోన్ : స్థానిక గుత్తిరోడ్డు, రైల్వే కాలనీలలో స్థానిక ముస్లిం మతపెద్దలతో కలిసి రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. మతతత్వ పార్టీలను అంటగట్టుకొని ఎన్నికల బరిలో నిలిచిన టీడీపీని చిత్తుగా ఓడించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు రియాజ్‌ఖాన్, అక్బర్ బాషా, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.